# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట




## పాజిటివ్ దృక్పథంతోనే విజయాలు సాధ్యం

**జయశంకర్ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** దివ్యాంగులు ఆత్మన్యూనతా భావాన్ని విడనాడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం స్థానిక మినీ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మహిళా, శిశు సంక్షేమ, దివ్యాంగుల సంక్షేమ, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడలను జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు పాజిటివ్ దృక్పథంలో సమాజంలో ముందుకు అడుగేయాలన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ, దివ్యాంగుల సంక్షేమ, వయోవృద్ధుల శాఖ సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీఎంహెచ్‌వో మల్లిఖార్జునరావు అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర వరంగల్, జనగామ తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస రావు, డీఎంహెచ్‌వో మల్లిఖార్జునరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మల్లిఖార్జున రావు, సైక్రియాట్రిస్ట్ సిద్ధార్థరెడ్డి, ఫిజికాలజిస్ట్ నిఖిత మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉండడానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర అధికారి దేవీలాల్, మాజీ వాలంటీర్ రాజేందర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




వివరాలు మెయిన్‌లో...


## ఇన్‌ఫార్మర్ నెపంతో అమాయకులైన ఆదివాసీ యువకుల హత్య

### ఉనికి కోసమే వరుస అఘాయిత్యాలు

## స్కాలర్‌షిప్ బకాయి మరిచితిరేమి?





**ఏఐఎస్‌బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్**

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి 8500 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్‌బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ అన్నారు. తక్షణమే రాష్ట్రం వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్‌బి ఆధ్వర్యంలో రంగసాయిపేట జంక్షన్ లో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ, అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందాయని ఆరోపించారు. గత కొన్ని ఏళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చెయ్యకపోవడం వలన పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తు కష్టతరంగా మారిందన్నారు. మరో పక్కన డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు కళాశాలల ను మూసివేసి నిరవధిక సమ్మె కు పిలుపునిచ్చిన సందర్భంలో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బి ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్, నగర నాయకులు సోహెన్, ఇర్ఫాన్, రాజు, సుమన్, నవీన్ మోహన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## 'పంచాయతీ' పరిసరాలు దుర్గంధభరితం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో దుర్వాసనతో కంపు కొడుతున్న అధికారులు పట్టించుకోడం లేదని ప్రయాణికులు, స్థానికులు అంటున్నారు. ములుగు గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజలందరికి అవసరం ఉన్న ఎస్‌బిఐ బ్యాంక్ అలాగే గ్రామ పంచాయతీ గ్రామ అభివృద్ధి కొరకు ఉన్న పంచాయతీ ఆవరణలో వైన్‌షాప్ ఉండడం వలన మందుబాబులు మందు సేవించి బహిరంగ ప్రదేశం లో మల మూత్రం పోస్తూ గ్రామ పంచాయతీ ఆవరణాన్ని కంపు లేపుతున్నారని ప్రయాణికులు అంటున్నారు. సాయం త్రం ఐదు కాగానే ఈగల వలె దోమలు ఉండి ప్రజలను ప్రయాణికులను కుదుతూ విష జ్వరాలు వస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇలా సంవత్సరం గడిచినప్పటికి గ్రామ పంచాయతీ ఎదురుగా ఉన్న వైన్ షాప్‌పై ఏ అధికారి కూడా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరో పిస్తున్నారు. కొందరు అధికారులు లంచాలకు ఆశపడి వైన్‌షాపులు ఇష్టం వచ్చినట్లు ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అధికారుల వల్లనే వైన్‌షాప్ యజమానులు ఇష్టం వచ్చినట్లు చెలరేగి పోతున్నారని అంటున్నారు. బ్యాంక్‌కు గ్రామ పంచాయతీకి రావాలంటే ముఖానికి మాస్క్ పెట్టుకొని రావాల్సిందేనని, దీనిపై ఎవరూ చర్యలు తీసుకోరా అని ప్రజలు మండిపడుతున్నారు.

**వైన్‌షాప్‌కు నోటీసులు జారీ చేస్తాం : ఇఒ రఘు**

గ్రామ పంచాయతీ ఆవరణం మందుబాబుల వలన దుర్వాసన రావడం నిజమేనని దుర్వాసన వలన ఇబ్బందులు ప్రజలు పడుతున్నారని దానిపై ప్రతి రోజు బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న దుర్వాసన మాత్రం పోవడం లేదని ఈవో రఘు అంటున్నారు. దీనిపై వైన్‌షాప్ యజమానికి నోటీసులు జారీ చేస్తామని అన్నారు.



**దుర్వాసన భరించలేకపోతున్నాం**

**ప్రయాణికుడు ఎస్.సారయ్య**

ఎస్‌బిఐ బ్యాంక్ సేవలకు గురువారం రావడం జరిగిందని ఇక్కడికి రావడంతోనే దుర్వాసన భరించలేక వాంతి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఇంత దుర్వాసన ఏ గ్రామంలో కూడా చూడలేదని ప్రయాణికుడు సారయ్య అన్నారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే ప్రయాణికులకు,ప్రజలకు గాని విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఉంటాయని, దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని ప్రయాణికులు అంటున్నారు. వెంటనే దుర్వాసన రాకుండా చూడాలని కోరుతున్నారు.

## ప్రజాపాలనపై ప్రదర్శన



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మెదక్ జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ మండలంలోని, అప్పాజీపల్లి, ముప్పారం గ్రామాలలో ప్రజా పాలన పై కళాకారులచే అవగాహన సదస్సు నిర్వహించారు. సారథి కళాకారుల టీమ్ లీడర్ యెల్ల సిద్ధులు, కారంగుల మాధవి, శివోళ్ల కృష్ణ, జింక దేవదాసు, సందుర్ల శేఖర్, ఆస రామారావు, బిట్లఎల్లయ్య, టెక్మాల్ విజయ లక్ష్మి, కమ్మరి నరసయ్య, టీం తో ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ (సూపరింటెండెంట్) కే.శంకర్ గ్రామ సెక్రెటరీలు, ప్రభాకర్, కిరణ్ కుమార్, గణేష్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మధుబాబుకు గౌరవ డాక్టరేట్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** విజయ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ స్కూల్, హనుమకొండ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. మధుబాబుకు తెలుగు సా హితీ సంస్కృతి సేవా ట్రస్ట్ గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. నాట్యంలో పీహెచ్‌డీ చేసి 30 ఏళ్లుగా కూచిపూడి నాట్యరంగంలో విశేష సేవలందిస్తున్న మధుబాబు, ఎంతోమంది విద్యార్థులకు నాట్య శిక్షణ ఇస్తున్నారు. ఆయన నేటికి కూడా ఎందరో యువకులకు నాట్యం, సంగీతాలను నేర్పుతున్నారు. ఈ నేపధ్యంలో తెలుగు సాహితీ సంస్కృతి సేవా ట్రస్ట్ వారు ఎం. మాధుబాబును గౌరవ డాక్టరేట్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మధుబాబుకు అభినందనలు తెలిపారు.

## వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పండుగ సాగర్, సమ్మన్న, అరవింద్, రాజు రవి, విశాల్ ,ప్రభాకర్, రాము, వినయ్ భార్గవ్, మూల ప్రభాకర్ ,రమేష్ నాయక్ ,గడ్డం రవి ,అమర్ ,రాము, వినోద్, శ్రీలత ,లతా, రవళి, రమక్క, శ్రీముఖి ,శ్వేత ,ముఖ్యమైన నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హసన్ పర్తి:** హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం హనుమకొండ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ సభ్యులు,మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బండి రజనీ కుమార్, మాజీ వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సంపత్ రెడ్డి ,హసన్ పర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధ వెంకన్న, బిఆర్ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షులు పోలపల్లి రామ్మూర్తి, విద్యార్థి విభాగం నాయకులు రంజిత్, రెండవ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుక్కే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుపై సూచిక బోర్డులు తప్పనిసరి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** సమాచార హక్కు రక్షణ చట్టం 2005 పైన అందరికీ అవగాహన కలిగేలా అన్ని ప్రభుత్వకార్యాలయాల్లో ఆర్‌టిఐ చట్టం పైన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం పరకాల డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల అనిల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతి పత్రాన్ని ఆర్టీఐ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు సుద్దాల అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామపంచాయతీలో ఆర్.టి.ఐ చట్టం గురించి సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లయితే చట్టం పైన ప్రజలందరికీ అవగాహన కలుగుతుందన్నారు. చట్టం పైన పూర్తిస్థాయిలో అందరికీ అవగాహన ఉండటం లేదని చట్టాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు సూచిక బోర్డుల ఏర్పాటు అవసరమని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ బద్ధమైనటువంటి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని మరియు గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయల యందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయలని మరియు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమంచారాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలని మరియు సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 4(1)(8) (ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17. అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట అధ్యక్షుడు చెట్టుపెల్లి విజేందర్ ,నర్సంపేట యూత్ అధ్యక్షుడు అడ్డ సతీష్ , ఆత్మకూరు వర్కింగ్ ప్రెసిడెంట్ అంకతి శ్యామ్ సుందర్ , నిరుకుల్ల అధ్యక్షుడు అంకతి రాజుకుమార్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చెకుముకి టాలెంట్ టెస్టు వేడుకలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హసన్ పర్తిమండల పరిధిలోని హనుమకొండ జిల్లా తెలంగాణ బాలికలరెసిడెన్షియల్ స్కూల్ లో జన విజ్ఞాన వేదిక (జె వివి) తెలంగాణ ఆధ్వర్యంలోహసన్ పర్తి మండలం స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించబడింది. ప్రజల కోసం సైన్స్, శాంతి కోసం సైన్స్, పురోగతికోసం సైన్స్, స్వాలంబన కోసం సైన్స్ అనే నినాదాలతో ముఖ్య అతిథిగా కిట్స్ వరంగల్ ఫిజికల్ సైన్స్ విభాగము, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, జేవివి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ డి .ప్రభాకర చారి మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం థీమ్2024 విక్షిత్ భారత్ కు స్వదేశీ సాంకేతికలు అనే అంశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తూ, ఇది భారతదేశ శాస్త్రీయ పురోగతిలో స్వదేశీ ఆవిష్కరణలు ప్రాముఖ్యతను కూడా నొక్కి చెబుతుందన్నారు.ఈథీమ్ 2024 సంవత్సరానికి దేశ అభివృద్ధికి, శ్రేయస్సుకు దోహదపడే స్వదేశీ సాంకేతికల గురించి అవగాహన పెంచడానికి ప్రయత్నిస్తుందన్నారు. టి జి ఆర్ఎస్(జి)ప్రధానోపాధ్యాయులుకె.అశోక్ రెడ్డి అధ్యక్షోపన్యాసంచేశారు. హసన్ పర్తి మండలానికి చెందిన ఎస్.పి. ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎల్లాపూర్, గ్రీన్ వుడ్ హై స్కూల్, ఎర్రగట్టుగుట్ట తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ (టి జి ఆర్ ఎస్ (జి)),హసన్ పర్తి జడ్ పి హెచ్ ఎస్(బాలికలు) హసన్‌పర్తి, జెడ్ పి హెచ్ ఎస్ బీహారు అనే 5 స్కూలు ఈ పరీక్షలో విజేతలుగా నిలిచాయి. 70కి పైగా పాఠశాలలు, 20మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జె వి వి కార్యవర్గ సభ్యులుగా డైనమిక్ ఉపాధ్యాయులు సుమలత, ఎన్ అశోక్, కె. రాజగోపాల్, వి. లీలావతి, జి.అరణ్ కుమార్,కె. రాజకుమారి, పాషా, సారంగపాణి, విద్యార్థి నాయకులు, ఉపాధ్యాయులు, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే పోటీలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** విద్యార్థుల గుర్తింపుకే చెకుముకి టాలెంట్ టెస్టులని మండల విద్యాధికారి ప్రకాష్ బాబు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చెకుముకి మండల కన్వీనర్ బి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో మండలంలోని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ సూరారం,కాళేశ్వరం,ప్రయివేటు విభాగంలో మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులకు మహాదేవపూర్ సిఐ రామ్‌చందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్ఞాపికలు,ప్రసంసా పత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ ఎవరి సొత్తు కాదని ప్రతిభ ఉంటే ఏదైనా సాధ్యమని అన్నారు.అనంతరం ప్రకాష్‌బాబు మాట్లాడుతూ సమాజంలో పేరుకు పోయిన మూఢ నమ్మకాలు మనిషిని ఉన్మాదిగా మారుస్తాయని వాటిని నిర్మూలిస్తే విజ్ఞాన ప్రసారం సులువౌతుందని అన్నారు.జిల్లా కన్వీనర్ బొట్ల సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎందుకు ఎలా ఏమిటి అనే విధానంలో చదువుకుంటే శాస్త్రీయ వైఖరి అలవడి అభివృద్ధిచెందుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర ప్రధానోపాధ్యాయుడు బి రాజి రెడ్డి,బాలికల ప్రధానోపాధ్యాయురాలు పి సరిత,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రంగారావు, భాస్కర్,రాజబాబు, మద్దు మధు, రాజేందర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## విద్యార్థులకు అభినందన

**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలో ఆదర్శ పాఠశాల, కళాశాలలో గురువారం జరిగిన చెకుముకి మండల స్థాయి పోటీలలో ద్వితీయ బహుమతి పొంది జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు నిహారిక, చరణ్ తేజ్, శశాంక్, విద్యార్థులను పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్, ఉపాధ్యాయ బృందం కలిసి శుక్రవారం అభినందించారు. ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచన, శక్తిని గుణాత్మక విలువలను సైన్స్ అందించే ఆశ్చర్యకరమైన విషయాలను పెంపొందించుటకు, చెకుముకి సైన్స్ సంబరాలు పిల్లలకి ఎంతగానో దోహదపడుతుందన్నారు. మా 8, 9, 10 తరగతిలో విద్యార్థులు జిల్లా స్థాయికి వెళ్లడానికి కృషి చేసిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నీలం రవీందర్, ధనలక్ష్మి, జోత్స్న, రాజు, శివలను అభినందిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాణి, ఆయేషా, సమీరా, ఎండి కలీం పాషా, శ్రీకాంత్, రామస్వామి, భాస్కర్, సాగర్, రాజేంద్రప్రసాద్, శే బిరుద్దీన్, రాజు, ప్రసన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న డ్రాయింగ్ పోటీలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఈ నెల 24 న హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్ లో డ్రాయింగ్ పోటీలను హనుమకొండ కు చెందిన ప్రముఖ ఆర్ట్స్ అకాడమీ సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ప్రతి నెల నిర్వహించే డ్రాయింగ్ పోటీల్లో భాగంగా ఈ నెల 24 ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నాలుగు విభాగాల వారీగా పోటీలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన వారు శనివారం లోపు సంప్రదించాలని తెలిపారు.

## మగ్గం వర్క్స్‌లోఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హసన్ పర్తి మండల పరిధిలోని సాంస్కృతి విహారులో ఎస్‌బిఐ, ఆర్ఎస్ ఇపిఐ ఆధ్వర్యంలో 18నుండి 45 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతులకు జర్దోసి మగ్గం వర్క్స్ లోఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ బాస రవి తెలిపారు. వరంగల్ , హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, మహబూబాబాద్ జిల్లాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. డిసెంబర్ రెండవ తారీకు లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని చేసుకోవాలని పేర్కొన్నారు.

## చక్రవర్తిపల్లిలో చికిత్స శిబిరం

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండలంలోని చక్రవర్తి పల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో లక్ష్మీ దేవి పేట పశు వైద్య అధికారి డాక్టర్ మహతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ జగపతిరావు మాట్లాడారు. రైతులకు లింగ నిర్ధారిత వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయడం వలన కలుగు లాభాలను , గర్భధారణ రేటు పెంచడానికి సూచనలను తెలిపారు. నివారణ మందులు, 124 పశువులకు గర్భస్థ వ్యాధి నివారణ మందులు ఉచితముగా పంపిణీ చేశారు.సూపర్వైజర్ ఏ ఆయిలుమల్లు, గోపాలమిత్రులు రాజేందర్ ,దామోదర్ ,శ్రీనివాస్ , ఆలేషా ,పశువైద్య సిబ్బంది వేణు, తేజ వర్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 50 మందికి వైద్య పరీక్షలు




**ప్రజాపక్షం/ధర్మసాగర్:** హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రములోని యసి బిసి కాలనిలో వైద్య శిబిరం ప్రభుత్వ మేడికల్ ఆఫిసర్ డాక్టర్ గోపినాథ్ నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఈమద్య కాలం లో వైరల్ ఫివర్ వ్యాదులు వస్తునాయని ప్రజలు జగ్రతలు తీసుకోవాలని వెంటనే ప్రభుత్వ అసుప్రతీకి వెలి వైద్య సేవలు తీసుకోవాలని కోరారు.50మందికి వైద్య పరిక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు.ముఖ్యముగా జ్వరం వస్తే జగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే ఆరోగ్య సమాస్యలకు గురి ఆవుతారని అన్నారు.హేల్త్ సూపర్‌వైజర్ రామ్‌మోహన్‌రావు,సులోచన, సుజత, లక్ష్మి , సునంద, సప్న తదితరులు పాల్గోన్నారు.

## ఓటు నమోదు చేసుకోవాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు కొత్తగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని చిట్యాల తాహశీల్దార్ నల్లబెల్లి హేమ అన్నారు. శుక్రవారం స్థానిక తాహసిల్దార్ నల్లబెల్లి హేమ విలేకరులతో మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలలో ఓటర్ నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెయిన్ డేస్ మండల ప్రజలకు ఈ నెల 23, 24 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లో భాగంగా ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అవకాశాన్ని మండల ప్రజలందరు వినియోగించుకోగలరని తాహశీల్దార్ తెలిపారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో మహాదివ్య పడిపూజ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా శుక్రవారం పడిపూజ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా మంత్రోచ్చారణతో నిర్వహించగా పడిపూజ,అన్నదాతలుగా అడ్డగట్ల పద్మ చంద్రమౌళి,బాదం అనిల్ ఉన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా కలశ పూజ చేపట్టారు. మహా అన్నప్రసాద కార్యక్రమం తొమ్మిది రోజుకు చేరుకున్నది. అన్నదాతలు అడ్డగట్ల పద్మ చంద్రమౌళి,బాదం అనిల్ లు ఉన్నారు.

### 890కి చేరిన మాలధారణ సంఖ్య

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. శుక్రవారం నాటికి దేవాలయంలో అయ్యప్ప దీక్ష తీసుకున్న వారి సంఖ్య 890కి చేరుకున్నదని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ తెలిపారు. ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,ఉపాధ్యక్షులుగా ఇరుకు కోటేశ్వరరావు,పబ్బారమేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా, శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలుగా బొద్దుల దివాకర్,వజినపెల్లి శ్రీనివాస్, సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ, ముఖ్య సలహాదారులుగా దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్,శ్రీరాముల ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,బాల్నే సర్వేశం,చింతల నిరంజన్,చిలువేరు వెంకటారాజం,మిడిదొడ్డిబాబురావు,భూపతి లక్ష్మీ నారాయణలు,గురుస్వాములు బొట్ల నాగరాజు, యాదగిరి,భరత్,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,సుంకరి సంతోష్ రెడ్డి,ఆలయ సిబ్బంది రాము పాల్గొన్నారు .

# బాధిత కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన ఐ న్యూస్ రిపోర్టర్ సట్ల మహేందర్ తండ్రి సట్ల ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం వీఆర్ ఫౌండేషన్ (వెన్నెల ఉమారాణి ఫౌండేషన్) వ్యవస్థాపకులు మెలుగూరి యాకయ్య చేయూతనందించారు. ఆయన మాట్లాడుతూ వీఆర్ ఫౌం డేషన్ ద్వారాసహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

# ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలి

**ప్రజాపక్షం/రేగొండ :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాలస్వామి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎరుకల కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు ప్రత్యేక అవకాశాలుకల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయిలో, జిల్లాల స్థాయిలో కార్పొరేషన్ చైర్మన్లను నియమించాలన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి దాని ద్వారా ఎరుకల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# యాంటీ బయోటిక్స్‌వాడకంపై అవగాహన



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండల కేంద్రంలోని ఎస్టీ హాస్ట ల్ బాలికలకు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సుస్మిత ఆధ్వర్యంలో ఆంటీ బయోటిక్స్ మందులపై అవగాహన కల్పించారు. సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో యాంటీ బయోటిక్ మందుల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావవాలు,ఆవశ్యకత వివరించారు.వైద్యుల సూచనలమేరకు మాత్రమేమందులు వాడాలని సూచించారు. ఆరోగ్యపు అలవాట్లు ,వ్యక్తిగత పరిశుభ్రత,వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా కౌమార దశలో విద్యార్థినిలు ఆహారంలో జాగ్రత్తలు తీసుకుంటూ పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు.అనంతరం వంట గదిని పరిశీలించారు. వైద్యురాలు హరిణి,హెల్త్ అసిస్టెంట్ రాజ రమణయ్య, ఏఎన్ఎం హేమలత,వార్డెన్ సరిత,ఆశాలు శైలజ, రుద్ర, మాధవి,ప్రేమలత,మల్లేశ్వరి పాల్గొన్నారు.

# డిఆర్‌డిఒగా బాధ్యతలు స్వీకరించిన మేన శ్రీను



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ జిల్లా డీఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి మేన శ్రీనుకు పలువురు అభినందించారు. డీఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పుష్పగుచ్ఛ అంధించి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఉద్యోగుల టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు వెంకన్న, శివప్రసాద్, రామన్న, నరేందర్, రమేష్ పాల్గొన్నారు

# వినయ్ భాస్కర్‌కు అభినందన

**ప్రజాపక్షం/కాజీపేట :** వరంగల్ పశ్చిమ మాజీ శాసన సభ్యులు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలను కాజీపేట చౌరస్తాలో అయ్యల దానం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. జన్మదినం సందర్భంగా సెంటెన్స్ ఓల్డ్ ఏజ్ హోమ్ లో 100 మంది అనాథ వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెంటెన్స్ ఓల్డ్ ఏజ్ హోమ్ ఇన్చార్జి సిస్టర్ నిర్మల, మార్క్ పీటర్, మాజీ కార్పొరేటర్ మిట్టపల్లి రవీందర్, సుంచు కృష్ణ, బెదరకోట రంజిత్ కుమార్,కొంద్ర శంకర్, ప్రభాకర్, శ్రీను పాల్గొన్నారు.

# స్ట్రీట్‌కాజ్ గ్రెయిట్ సేవలు అద్భుతం



**ప్రజాపక్షం/జనగామటౌన్:** స్ట్రీట్ కాజ్ గ్రెయిట్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం స్ట్రీట్ కాజ్ గ్రెయిట్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో జిల్లెల అరుణ జ్ఞాపకార్థం జిల్లెల సిద్దారెడ్డి ఆద్వర్యంలో బచ్చన్నపేటలో వీధి దీపాలు, ప్రభుత్వ దావఖాన, ఎంపీపీఎస్ ఇందిరా స్కూల్‌లో రూ.8లక్షల విలువైన వస్తువుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పంపిణి చేశారు. బచ్చన్నపేట టౌన్, మండల నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఆలయంలో కార్తీక దీపోత్సవం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** కార్తీకమాసం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం అధిక సంఖ్యలో మహిళలు మట్టి ప్రమిదలతో కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. కార్తీక దీపోత్సవంలో భాగంగా అవసరమైన ప్రమిదలు, నూనె, వత్తుల సామాగ్రిని దేవస్థానం నుండి ఉచితంగా అందించగా మహిళలు సామూహికంగా కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి శర్మ చేతుల మీదుగా కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు అందజేశారు.

# మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పొన్నం రాజు ఎన్నిక

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణరాష్ట్ర) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొన్నం రాజు ముదిరాజ్ నియామకం చేసినట్లు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ పేర్కొన్నారు. అనంతరం గురువారం నియామక పత్రాన్ని అందించారు. శుక్రవారం మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ) రాష్ట్ర కార్యాలయంలో శ్యామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ సమక్షంలో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రాజపల్లి గ్రామానికి చెందిన విద్యావేత్త ,అధ్యాపకులు పొన్నం రాజు ముదిరాజ్ మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు నియామకం చేయడం జరిగిందన్నారు. మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, తాళ్ళ రవీందర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ ముదిరాజ్, కట్ల విజయ్, ఆళ్ల నరేష్, ఈరబోయిన వినోద్, కూతురు రాజు, పిట్టల రమేష్, దండు చిరంజీవి, పెండ్యాల కృష్ణ, చిరుత వెంకటేశ్వర్లు, తోట రమేష్, సురేష్, దుండి అశోక్ లతో పాటు ముదిరాజ్ కుల బంధువులుపాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి ఆవిర్భావం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి ఆవిర్భావం ఎంతో సంతోషకరమని నాయకులు మచ్చిక నర్సయ్య గౌడ్, దార్ల రమాదేవి, బైరి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేటలో ఎర్పాటు చేసిన డివిజన్ స్థాయి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సమితి అనే సంఘాన్ని అన్ని మండలాల ఉద్యమ కారులు సమావేశం అయి నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నర్సంపేట నియోజక వర్గంలో టీఆర్‌యూఎస్‌ను స్థాపించడం జరిగిందన్నారు. ఈ సంఘం ఉద్యమ కారుల హక్కుల కోసం నిరంతరం పాటు పడుతుందని, 2001 నుండి ఉద్యమంలో పని చేసి నష్ట పోయినా ఉద్యమ కారులు అందరికి అండగా ఉంటుందన్నారు. నర్సంపేట లో మొదలైన టిఆర్‌యూఎస్ రాష్ట్ర వ్యాప్తంగా స్థాపించబడి హక్కుల కోసం ఉద్యమిస్తుందని అన్నారు. ఈ సంఘం ఉద్యమ రథసారథి కేసిఆర్ నాయత్వములో పనిచేస్తుందన్నారు. గుండెకారి రంగారావు, కుంచారపు వెంకట రెడ్డి, గాదే భద్రయ్య, గాదే జనార్ధన్ రెడ్డి, అప్పాల సుదర్శన్, డ్యాగల శ్రీనివాస్, పులిగిల్ల యాదగిరి, తనుగుల సుధాకర్, కొర్ర గవర్ సింగ్, పెండ్యాల యాదగిరి, జమండ్ల చంద్రమౌళి, బానోత్ కిషన్ నాయక్, పల్నాటి సాంబయ్య, దొంగల సురేష్ వల్లెపు శ్రీనివాస్, మోడం విద్యాసాగర్, పెండ్యాల కృష్ణ, కాలె రాజు. దోనాల రవి, మునిగాల సాయికృష్ణారెడ్డి. పెరుమాండ్ల ప్రభాకర్ రెడ్డి, ఇర్ఫాన్, గండ్లోజు బాస్కర్, దండిగ రమేష్, ఊరటి అమరెందర్, కట్టస్వామి, రమేష్, బిక్షపతి, ఐలోని, రాజమౌళి ,ఆకారపు చందర్, వీరాస్వామి, సాంబయ్మ, కుమారస్వామి, కోటి, సుదీర్ రెడ్డి, పెరుమాండ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత మహాసభ యాదవ సంఘం గ్రామ కమిటీ

**ప్రజాపక్షం/కాటారం;**మండలంలోని దామరకుంట గ్రామ అఖిల భారత యాదవ మహా సభ కమిటీని శుక్రవారం దామరకుంట గ్రామంలోఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా మొగిలి యాదవ్,అధ్యక్షుడుముద్దం రాజ్ కుమార్ యాదవ్,ఉపాధ్యక్షుడు సిద్ది చిన్న గట్టయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి ముద్దం రమేష్ యాదవ్,కోశాధికారి సిద్ది పెద్ద గట్టయ్య,సహాయ కార్యదర్శిమోయిన సమ్మయ్య,ప్రచార కార్యదర్శి ఇరవేని ఓదన్న యాదవ్‌లన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ కార్యక్రమంలో డివిజన్ అడ్‌హక్ కమిటీ సభ్యుడు గడ్డం చంద్రయ్య,అబ్బినేని ఐలయ్య,గడవేని దేవేవందర్,తొట్ల శ్రీశైలం,ముల్కల సంతోష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# ఫొటోగ్రాఫర్‌కు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన తోటి ఫోటోగ్రాఫర్ మిత్రుడు సట్ల మహేందర్ తండ్రి ఉప్పలయ్య అనారోగ్యంతో మృతిచెందగా తోటి ఫోటోగ్రాపర్లు రూ.12వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పట్టూరి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రాపోలు రాము, కార్యదర్శి గజ్జి రాజు, గౌరవ అధ్యక్షుడు ఎడవల్లి వెంకటేశ్వర్లు, బెల్లి బాలరాజు, ఎండీ పాషా, చిలువేరు మహేష్, అక్కల రమణశ్రీ, కాకర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామచంద్ర స్వామి ఆలయంలో పూర్ణాహుతి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని జీడికల్ గ్రామంలోని గల శ్రీ జీడికంటి వీ రాచల శ్రీ రామచంద్ర స్వామి దేవాలయంలో, ఈనెల 14వ తేదీ నుండి 27వ తేదీ వరకు, జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా, శుక్రవారం, దేవాలయంలో, 5వ రోజు సం దర్భంగా, అర్చకులు, స్వామివారికి, పూర్ణాహుతి కార్యక్రమం వేదమంత్రాలతో ఘనంగా నిర్వహిం చారు. దేవాలయ ఈవో వంశీ, జనగామ టౌన్ ఉప్పలమ్మ దేవాలయ ఈవో కేకే రాములు, దేవస్థాన చైర్మన్, మూర్తి, దేవస్థాన డైరెక్టర్లు శ్రీశైలం, వెంకటేష్, అర్చకులు, ఎం భార్గవాచార్యులు, మురళీకృష్ణ, గట్టు శ్రీనివాసాచార్యులు, ఆలయ సిబ్బంది, కే భరత్, మల్లేశం, రమేష్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవానికి సహకారం

**ప్రజాపక్షం/రామాయంపేట:** యాదవుల ఆరాధ్య ఉత్సవం సదర్ పండుగను జయప్రదం చేయాలని మెదక్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు గండి మల్లేష్‌యాదవ్ శుక్రవారం కోరారు. మెదక్ రాందాస్ చైరస్తాలో శనివారం సాయంత్రం జరిగే ఉత్సవాలకు మెదక్ ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, అఖిల భారత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్రగొల్ల మురళీయాదవ్, రాష్ట్ర నాయకులు ఎడ్ల హరిబాబు యాదవ్, పోచబోయినశ్రీహరియాదవ్,చెప్పల్‌బజార్ లడ్డు యాదవ్, శ్రీదేవి యాదవ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్‌తో పాటు మెదక్ జిల్లా యాదవ సంఘం ప్రతినిదులు హాజరవుతున్నందున ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మెదక్‌లో అథ్లెటిక్స్ పోటీలు

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లా కేంద్రంలోని అథ్లెటిక్స్ స్టేడియంలో టెన్త్ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అండర్ 8, 10, 12 ఇయర్స్ బాలబాలికలకు మెదక్ జిల్లా స్థాయి ఎంపికలు జరిగాయి. ముఖ్య అతిథిగా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ప్రభు కుమార్ గౌడ్ హాజరై జెండా ఊపి పరుగుపందాన్ని ప్రారంభించారు. మెదక్ జిల్లా నుండి 200 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన 25 మంది క్రీడాకారులను వచ్చే నెల డిసెంబర్ 1 తేదీ మంచిర్యాల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మెదక్ జిల్లా తరఫున పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పిడీలు మధు, రాజేందర్, శ్వేత సుజాత, చంటి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

**ప్రజాపక్షం/రేగోడ్:** ఐకెపి అధ్వరంలో వరి ధాన్యం కోనుగోలు కేంద్రని అకస్మాత్తుగా తనతికి చేశారు జిల్లా అధికారి మోహన్ మాట్లాతు రైతులను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు ఇప్పటివరకు వరి ధాన్యం రైతుల నుండి38 మంది రైతుల నుంచి 4486 వరి బస్తాలను మిల్లర్లకు పంపించామాని ఏంపివో సంగీత అన్నారు వరి దాన్యం తడవకుండా టాపర్లు అందుబాటులో ఉండాలని సూచించాలాని ఈకార్యక్రమంలో తాసిల్దార్ నరేష్ ఐకిపి రాములు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు నాగపురి రాజేంద్రప్రసాద్ గౌడ్ గత సంవత్సరం తీవ్ర అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. శుక్రవారం కమలాపురంలోని వారి స్వగృహంలో ప్రథమ వర్ధంతి నిర్వహించగా ఈ కార్యక్రమానికి ములుగు బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థల చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, నాయకులు భూక్య జంపన్న పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల తలకు శస్త్ర చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న తాళ్లూరు సత్యనారాయణను పరామర్శించారు. నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, ఎస్‌కె కుర్బన్ అలీ, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు గడదాసు సునీల్, తుమ్మ మల్లారెడ్డి, రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

# ఆరు గ్యారంటీలపై ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా?

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చాలని కోరితే అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేస్తామనడం ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఉందని, వెంటనే మానుకోవాలని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా హామీల అమలుకి ప్రశ్నిస్తున్న మాజీ మంత్రులపైన తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసి జైలులో పెడతామని అనడం హాస్యాస్పదమన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు రంగనాయక సాగర్ ఆయకట్టు క్రింద రైతుల వద్ద భూములు తీసుకొని తన స్వంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్టి ఆరోపణలపై మాజీ మంత్రి స్పందిస్తూ రంగనాయక సాగర్ ఆయకట్ట కోసం స్వంతంగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఉంటే ఆధారాలతో సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు బయట పెడితే అవి వారికే రాసిస్తానని, ఎలాంటి శిక్షకైన సిద్ధమని సవాలు చేయగా ఇంత వరకు ఆరోపించినటువంటి నాయకులు రుజువు చేయలేక ఆయనపైన ఇంకా తప్పుడు ఆరోపణ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఇచ్చిన హామీలను అమలు పరచకుండా విషయాన్ని పక్కదాని పట్టిస్తున్నారన్నారు. ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని హామీల పైన దృష్టి సారించి మంచి పరిపాలన అందించాలని ఈ సందర్భంగా తెలిపారు.

# నాయిని రాజేందర్‌రెడ్డికి అభినందన



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డినీ క్యాంప్ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ హనుమకొండ బాలసముద్రం లోని హయగ్రీవచారి మైదానంలో 90 కోట్లతో అద్భుతంగా నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని సిఎంచే ప్రారంభింప చేసిన రాజేందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అండర్ డ్రైనేజీ నిర్మాణానికి నిధుల కేటాయింపు,మాస్టర్ ప్లాన్ 2041 ఆమోదం,ఎయిర్ పోర్ట్ కు నిధుల మంజూరు తో పాటు ఓరుగల్లు కు నిధుల వరద కురిపించిన సందర్భంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నగర అభివృద్ధి కొరకు వరాలు కురిపించిన ముఖ్యమంత్రి గారికి సదా రుణపడి వుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘ నేతలు శ్యాంసుందర్, రాము నాయక్, లక్ష్మీ ప్రసాద్ జిల్లా నేతలు సురేష్ ,శ్రీనివాస్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి పేరుతో రాజకీయాలు చేయొద్దు



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలో గతకొద్దిరోజులుగా బిఆర్‌ఎస్,కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్యరాజకీయ విమర్శలు,సద్విమర్శలు చేసుకోవడం జరుగుతోంది ఎవ్వరికివారే వారివారియొక్క రాజకీయ పరిస్థితులను అనుసరించి విమర్శలు,సద్విమర్శలు చేసుకోవాలే తప్ప వేలేరు మండలకేంద్రంలోని ముదిరాజ్ కుల దైవమైన పెద్దమ్మ తల్లి పేరుతో రాజకీయాలు చేయడం సరైంది కాదని వేలేరు ముదిరాజ్ సొసైటీ చైర్మన్ ఇట్టబోయిన సంపత్ మండిపడ్డారు.శుక్రవారం వేలేరు మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ భవనంలో విలేకరుల సమావేశంలో సంపత్ మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుడైన విజయపురి మల్లికార్జున్,బిఆర్‌ఎస్ పార్టీనాయకుడు ఇట్టబోయిన భూపతిరాజు మధ్యనెలకొన్న వివాదం గతకొద్దిరోజులుగా పరస్పర వివాదాలు చేసుకుంటున్న సంగతి విధితమే.ఐనప్పటికీ మాకులదైవమైన పెద్దమ్మతల్లిని తమ రాజకీయస్వార్ధాలకోసం తమతమ రాజకీయాలకోసం వాడుకోవడం సరైందికాదన్నారు. ముదిరాజ్ సొసైటీ చైర్మన్ ఇట్టబోయిన సంపత్,మాజీచైర్మన్ రాజు,గుండు భిక్షపతి వెంకటయ్య పాల్గొన్నారు.

## రైతుల ఆర్థిక అభివృద్ధియే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/రాయపర్తి:**రైతులు ఆర్థిక అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈడుధుల కంటి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని పేరికేడు గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేందర్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చిత్రపటాలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటో హమ్యా నాయక్ తో కలిసి క్షీరాభిషేకం చేశారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వరి రైతులకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయలు బోనస్ ఇస్తుందన్నారు. గతంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రోజుల తరబడి నిలిచి, దళారులకు రైతులు అమ్ముకునేవారని కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఆ పరిస్థితి ఎక్కడ లేదన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలోకి డబ్బులు జమ కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, మండల ముఖ్య నాయకులు మాచర్ల ప్రభాకర్, మండల మహిళా అధ్యక్షురాలు ఊగా మునిత, డైరక్టర్ పూలూరు దామోదర్, గోవర్ధన్ రేడ్డి,ఎనగందుల మురళి,కిసాన్ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు, మచ్చ లక్ష్మి నారాయణ, గ్రామపార్టీ అధ్యక్షులు తీగాలా సాయిలు, బంది కుమార్, రహీమ్, మునవత్ రవి, గడం సుధాకర్, రఫి, తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/మంగపేట:** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు మంగపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ నుండి వచ్చిన చెక్కులను 8 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరియణయ్య, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్‌రెడ్డి, బిసి సెల్ మండలాధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ, ఎస్‌టి సెల్ మండలాధ్యక్షుడు చాద మల్లయ్య, మైనార్టీ సెల మండలాధ్యక్షుడు టివి హైదయ్‌తుల్లా, సయ్యద్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బడిశా ఆదినారాయణ, గంగనేని శేషగిరి, గంగెర్ల నాగరాజు, గాదె సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలో లకావత్ సుభద్ర రవీంద్ర నాయక్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ భారీ విగ్రహ ప్రతిష్టాపన గ్రామసభ్యులతో కలిసి హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిలో నిమగ్నం అవుతూ హిందు ధర్మాన్ని, ఆచారాలను కాపాడుకోవాలన్నారు. భారతదేశంలో హిందూ ధర్మానికి ఉన్న ప్రాచుర్యం విభిన్న సంస్కృతులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## బాధితులకు నిత్యావసరాలు

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఈర్ల కొమురమ్మ,పెరికేడ్ గ్రామానికి గాయి సమక్క, కంచర్ల రవీందర్, దూరిశెట్టి పెద్ద మల్లయ్య ఇటీవల అనా రోగ్యాలతో మరణించారు.శుక్రవారం మృతుల కుటుంబాలను ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ టిఆర్‌ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువులను అందజేశారు. రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, స్థానిక పార్టీ ముఖ్య నాయకులు బొమ్మెర వీరాస్వామి, చిన్నల రాజబాబు, ఆకుల సమ్మయ్య, భాషబోయిన సుధాకర్, ఎండీ అంజాద్ పాషా, గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, యూసఫ్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ రూ. 18వేల చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/హత్నూరా:** హత్నూర మండలం లోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ జ్యోతికి సిఎంఆర్ ద్వారా మంజూరైన రూ. 18వేల రూపాయల చెక్కును శుక్రవారం నాడు ఆమె భర్త సిహెచ్ నర్సింలుకు బిఆర్ఎస్ నాయకులు దండు ప్రవీణ్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ ఎఫ్ చెక్కులతో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం తనిఖీ



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల వ్యవసాయ అధికారి మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి మాట్లాడుతూ, ఎరువులు విత్తన దుకాణ యజమానులకు యాసంగి సీజన్‌ను గాను రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలనీ, విత్తనాలు తీసుకున్న రైతులకు రసీదు కచ్చితంగా ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా రోజువారి క్రయవిక్రయాలను రిజిస్టర్లో నమోదు చేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి రాజు, దుకాణ యజమాని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్‌కు ఎంపికైన ప్రశాంత్‌కు సత్కారం

**ప్రజాపక్షం/గజ్వేల్ :** జాతీయస్థాయి క్రికెట్ చాలెంజర్ ట్రోఫీకి ఎంపికైన గజ్వేల్ బిడ్డ ప్రశాంత్‌ను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని, క్రికెట్‌లో మరింత రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడి గజ్వేల్‌కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకీయొద్దీన్ గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు, నాయకులు ఉప్పల మెట్టయ్య గుప్త, తలకొక్కుల దుర్గాప్రసాద్, గంగిశెట్టి రవీందర్, శ్యామల మల్లేశం, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగరావు, ఖాసిం, అజీజ్, ఉమర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## అదానీతో ఒప్పందం చేసుకున్న సిఎంలను బర్తరఫ్ చేయాలి

### బిజెపి మెదక్ ఎం.పి రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** ఆమెరికాలో అక్కడి పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేసిన ఆర్డ్యులో ఆదానిపై చేసిన ఆరోపణలలో మోడికి ఏం సంబంధం అని రాహుల్‌ని బిజెపి మెదక్ ఎం.పి రఘునందన్‌రావు ప్రశ్నించారు. ఆదానితో పెట్టుబడుల ఒప్పందం చేసుకున్న కాంగ్రెస్ ముఖ్యమంత్రులను భర్తరఫ్ చేస్తావా, అని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని నాగ దేవత ఆలయం, బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో ఎంపి పూజలు నిర్వహించారు. పస్తాపూర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి దీక్షపరుడు జి. బాస్కర్ ఆహ్వానం మేరకు అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందిర్శించి పూజలు చేసారు. అనంతరం బిజెపి నేత జి.బాస్కర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో రఘునందన్‌రావు, మాట్లాడారు. ఆదానీ విషయంలో రాహుల్ గాంధీ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆమెరికాలో ఆదానిపై కేసు నమోదైతే ఇండియాలో మోదీపై ఆరోపణలు చేయడం రాహుల్ గాంధీ మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతోఅనుభవం ఉన్న సీనియర్ న్యాయవాదులు ఉన్నారని వారి సలహాను రాహుల్ గాంధీ తీసుకోవాలని హితవు పలికారు. తెలియని విషయాలు తెలుసుకోవడంలో తప్పు లేదని రాహుల్ గాంధీ ఇప్పటికైన పప్పు లాగా వ్యవహరించరాదన్నారు. ఆమెరికాలో కేసు అయితే మోడీకి ఏమి సంబందం అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఆదానితో కలిసి పెట్టుబడులు తీసుకుంటే తప్పు లేదా అని ప్రశ్నించారు. అలాంటి వారిపై ఏమి చర్యలు తీసుకుంటారో రాహుల్ గాంధీ సమాదానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఛతీష్‌గడ్, ఓరిస్సా, తమిళనాడు, లోని కాంగ్రెస్ మద్దతు ఉన్న ప్రభుత్వాలు ఆదానితో చేతులు కలిపి ఒప్పందం చేసుకోవడం రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ఆయన విమర్శించారు. వక్స్ సవరణ చట్టం బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశం అమోదంచడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నేత ఎం జైపాల్ రెడ్డి, మాజీ ఎంపి బీబీ పాటిల్ , జిల్లా అద్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు ఎం.శ్రీనివాస్‌గౌడ్, ఎం పాండురంగరెడ్డి, శివాజీ పాటిల్, సుదీర్, బండారి, పి శ్రీనివాస్ గుప్త, పూల సంతోష్, విశ్వనాథ్, స్వామి, దుర్గయ్య, బంటు విశ్వనాథ్,నరేస్, పాటిల్, సోమా అనిల్ ,రాజశేఖర్ రెడ్డి, అప్పర్ దిల్దార్ కార్తీక్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒక వరం

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డలకు వరంలాంటిదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం శంకరంపేట ఆర్ మండలంలో కళ్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా శంకరంపేట ఆర్ మండలంలో కోటి 60 లక్షల రూపాయలతో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి సంబంధించి చెక్కులు పంపిణీ చేశామని, అలాగే సీఎం ఆర్ఎఫ్ 6 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు వివరించారు. మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసే ప్రభుత్వం అని చెప్పారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని 470 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు చేసి రైతులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. మెదక్ పట్టణ శివారులో శుక్రవారం జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్సలు అందించి త్వరగా కోలుకునే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, శంకరంపేట రాజిరెడ్డి గంగా నరేందర్, రమేష్ గౌడ్,జీవన్ రావు,బిక్షపతి,రాజశేఖర్,శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

### కొండపోచమ్మ సాగర్ కెసిఆర్ ఫాంహౌజ్ కోసమే కట్టుకున్నారనడం సిగ్గుచేటు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** రాష్ట్ర ప్రజలను సిఎం రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టిస్తుండగా, కొండపోచమ్మ రిజర్వాయర్‌లు కెసిఆర్ తన ఫాంహౌజ్ కోసం కట్టుకున్నట్లు ఆరోపించడం సిగ్గుచేటని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అగ్రాహం వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకీయొద్దిన్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టులతో లక్షల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందిస్తూ ప్రజల దాహార్తి తీరుస్తున్నట్లు స్పష్టం చేశారు. కెసిఆర్ పట్ల వారు మతిభ్రమించి మాట్లాడుతున్నట్లు ఆరోపించారు. వారికి ప్రాజెక్టులపై అవగాహన లేదని, కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి తెలంగాణలో అన్ని ప్రాంతాలకు నీరు పంపింగ్ చేసే వీలు ఉన్నట్లు స్పష్టం చేశారు. హరీష్ రావు భూములు కబ్జా చేశారని ఆరోపించడం తగదని, దమ్ముంటే హరీష్ రావు నిన్న చెప్పిన సవాల్‌ను సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వీకరించాలని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎక్కడ మీటింగ్ పెట్టినా కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నట్లు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా మభ్యపెట్టేందుకు కెసిఆర్ కుటుంబాన్ని తిట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వడ్ల కొనుగోలు, ఆరు గ్యారంటీలు, 24 గంటల కరెంటు ఇవ్వడంలో విఫలమైనట్లు చెప్పారు. చేతకాని విధానాలతో ఖజానా దివాలా తీస్తూ ఉంటే పాలన మీద దృష్టి పెట్టకుండా ప్రతిరోజు డైవర్షన్ రాజకీయాలతో పబ్బం గడుపుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు. పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, కౌన్సిలర్లు, నేతలు ఉప్పల మెట్టయ్య గుప్త, అల్వాల బాలేష్, గంగిశెట్టి రవి, దుర్గాప్రసాద్, ఉమర్, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, నర్సింగరావు, ఆర్కే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికలపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాల శిక్ష

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందుతునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ. 20వేల జరిమానా విధించినట్లు, మరో కేసులో మైనర్‌బాలిక కిడ్నాప్ కేసులో నిందితునికి 3 సంవత్సరాల కఠినగార శిక్ష రూ.5 వేయిలు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్ తెలిపారు. మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుని వివరాలు మాలి పటేల్ వసంత్‌రావు, అలియాస్ పింటు(30) న్యాల్కల్ మండలం అమీరాబాద్ గ్రామం, మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితుని వివరాలు మహేంద్ర జగదీష్, అలియాస్ మ్యాతరి జగన్ (20) పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామం అని తెలిపారు. నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన అధికారులు అప్పటి హత్నూర ఎస్‌హెచ్‌ఒ డివిన్ ఈశ్వర్ ఎఎస్‌ఐ ఇన్వెస్టిగేషన్ అధికారి ఎస్.రవి గణపతి జాదవ్, అప్పటి పటాన్ చెరు ఎస్‌హెచ్‌ఒ నరేష్, ఇన్స్‌పెక్టర్ ఇన్వెస్టిగేషన్ అధికారి ప్రవీణ రెడ్డి, ప్రస్తుత ఇన్స్‌పెక్టర్ ఎస్.హెచ్ వినాయక్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ స్పెషల్ పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బగిలి సూర్ రెడ్డి ,భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ సౌజన్య కోర్టు డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ కె.సత్యనారాయణ ఎస్‌ఐ లను ఎస్‌పి అభినందించారు.

## శ్రీనివాసమూర్తి పంతులుకు గౌరవ డాక్టరేట్ పట్టా



**ప్రజాపక్షం/సదాశివపేట :** సదాశివపేట పట్టణమునకు చెందిన పురోహితులు శ్రీలలితాంబిక జ్యోతిషాలయం ,జ్యోతిష్య వాస్తు నిలయం స్థాపకులు దైవజ్ఞ వాస్తు ప్రవీణ కె. శ్రీనివాసమూర్తి పంతులుకు ఢిల్లీలోని వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమీషన్ వారు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. నవంబర్ 20వ తేది బుదవారం ఢిల్లిలోని ప్రదాన మంత్రి సంగ్రహాలయంములోన నెహ్రూ ఆడిటోరియంలో గౌరవ డాక్టర్ రేట్ అందదజేశారు. గత 20 సంవత్సరాలుగాజ్యోతిష్య ,వాస్తు శాస్త్రాలపై చేస్తున్న పరిశోదనకు గాను, విశేష సేవా కార్యక్రమములు చేస్తున్నందుకు గాను ఈ గౌరవ డాక్టరేటును అందజేశారు. ఈ గౌరవ డాక్టరేటును ప్రముఖ బాలీవుడ్ నటుడు విందు ధారసింగ్ ,మాజీ టిబిటన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఆచార్య ఏపి పుస్టాక్ ,సుప్రీంకోర్టు, బార్ కౌన్సిల్ మాజీ సెక్రటరీ జనరల్ రోహిత్ పాండే బుద్దిస్ట్ మెంబర్, ఆఫ్ మైనార్టీ కమీషన్ గవర్నమెంట్ ఆప్ ఇండియా రించ్చిన్ మాల ఎన్ఎండిసి సభ్యురాలు విశాఖ సైలవి వీరి చేతుల మీదుగా గౌరవ డాక్టరేటును శ్రీనివాస మూర్తి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సదాశివపేటకు చెందిన పలువురు రాజకీయ నాయకులు ,పట్టణ ప్రముఖులు శ్రీనివాసు మూర్తి పంతులు ,అభినందనలు తెలిపారు. గతంలో వివిద సాంస్కృతక సంస్థల ద్వారా జ్యోతిష్య వాస్తు శాస్త్ర రంగములలో వివిధ అవార్డులు అందుకోవటం జరిగినది. గత 20 సంవత్సరములుగా దైవజ్ఞ శ్రీనివాస మూర్తి జ్యోతిష్య వాస్తు శాస్త్రాల ద్వారా పురోహితునిగా ,ఆద్మాత్మిక వేత్తగా ప్రవచనాలు ఇస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు.

## గిరిజనుల దసరా ఉత్సవంలో ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పాపన్నపేట :** గిరిజనుల ఆరాధ్య దేవుడైన సేవాలాల్ మహారాజను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దర్శించుకున్నారు. శుక్రవారం మండల పరిధిలోని మొదలకుంట గిరిజన తండాలో దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన తాండకు చేరుకోగానే గిరిజనులు ఘన స్వాగతం పలికారు. తండాలో ఉన్న సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆ తాండవాసులతో కలిసి దసరా విందులో పాల్గొన్నారు. వీరి వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, బాపు రెడ్డి, గౌస్, నరేందర్ గౌడ్,అబేద్ హుస్సేన్, కుమ్మరి విట్టల్ తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కంది తిరుపతిరెడ్డి

ప్రజాపక్షం/హుస్నాబాద్: హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చిగురుమామిడి మండల సుందరగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంది తిరుపతి రెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ వారితో పాటు పాలకవర్గం కమిటీ సభ్యులను ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్‌గా బంక ఐలయ్య, (బంకచందు) డైరెక్టర్లుగా బొడిగా పర్శరాములు, పత్తిపాక శ్రీమూర్తి, ఓరుగంటి భారతి, పొతుగంటి భాలయ్య, మహ్మద్ కుతుబోద్దిన్, బొనగిరి శ్రీనివాస్, లావూద్య బిక్యా, మడప యాదవరెడ్డి, కరంటోతు రవిందర్, బైకాని శ్రీనివాస్, తెరాల మారుతి, తనుకు అంచజేయులుతో పాటు చైర్మ న్ ఎల్ఎస్ఎస్ హుస్నాబాద్, మార్కెట్ కమిటీ అధికారి అదనపు వ్యవసాయసంచాలకులు చైర్‌పర్సన్‌మున్సిపాలిటిని సభ్యులుగా నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు.



## పాఠశాల విద్యార్థులకు షూష్ వితరణ

ప్రజాపక్షం/హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణం లోని అరెపల్లి ప్రాథమిక పాఠశాలలోని 63 మంది విద్యార్థులకు సామాజిక సేవకురాలు రిటైర్డ్ ఉపాధ్యాయురాలు మురికి సంధ్యవళి విద్యార్థులకు షూస్ వితరణ చేయగా ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ అకుల రజిత వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గోని వాటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు సత్యసాయిసేవకుల ఈ లాంటి సేవ కార్యక్రమాలను చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంగా ప్రభుత్వ పాఠశాలలో మంచి నైపుణ్యం పొందిన ఉపాధ్యాయులు నియమించి మంచి విద్యాబోధన చేసున్నారని తెలిపారు. ఈ అవకాశాలను ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఉన్నత చదువుల కోసం పోటి పడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనితరెడ్డి, మండల విద్యధికారి బండారి మనీలా కౌన్సిలర్లు శ్రీనివాస్, వేణు,దోడ్డి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## సిఎం సహాయనిధి పేద ప్రజలకు వరం



ప్రజాపక్షం/కొమురవెల్లి: సిఎం సహాయనిధి పేద ప్రజలకు వరం అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు.శుక్రవారం కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామానికి చెందిన చుంచు రాజు 12,000 రూపాయలు, సురాయి వెంకటలక్ష్మీ కి ప్రభుత్వం నుంచి మంజూరైన 10,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సాయం వచ్చేలా సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ప ల్లా రాజేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చదరపల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# 30న ప్రజాసంకల్ప దీక్ష



ప్రజాపక్షం/కొమురవెల్లి : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈ నెల 30వ తేదిన జరిగే ప్రజా సంకల్ప దీక్షను విజయవంతం చేయాలని కొమురవెల్లి జేఏసీ కన్వీనర్ చెరుకు రమణారెడ్డి అన్నారు.చేర్యాల ప్రాంతం ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, ఉనికి కోసం రాజకీయ ప్రాధాన్యతను పునరుద్ధరించుకోవడం కోసం చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేదాకా అందరూ కలిసికట్టుగా పోరాడి డివిజన్ సాధించుకోవాలని శుక్రవారం రోజున స్థానిక వైశ్య సత్రంలో జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా చెరుకు రమణారెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో తమ స్వార్థ ప్రయోజనాల కోసం చేర్యాల ప్రాంతాన్ని ముక్కలుగా విడదీసి అస్తిత్వాన్ని కోల్పోయేలా చేసారని ఇక్కడ ప్రజలు అసెంబ్లీ నియోజకవర్గం విద్యుత్ కార్యాలయం హుస్నాబాద్ కలెక్టర్ ఆఫీస్ సిద్దిపేటకు చేసి, ఎసీబీ కార్యాలయాన్ని, రెవెన్యూకు సంబంధించి రెండు మండలాలను హుస్నాబాద్‌కు, రెండు మండలాలు సిద్దిపేటకు, వ్యవసాయానికి సంబంధించి గజ్వేల్‌కు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇక్కడి ప్రాంతాన్ని ముక్కలు ముక్కలుగా విడదీసి తీవ్ర అన్యాయం చేశారన్నారు.గత పది సంవత్సరాలుగా రెవెన్యూ డివిజన్ కోసం ఎన్నో పోరాటాలు చేసిన పట్టించుకోని అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న పళ్ళ రాజేశ్వర్‌రెడ్డి పోరాటాలు చేస్తున్న మద్దతివ్వనివారు ఇప్పుడు చేర్యాల డివిజన్ సాధిస్తామని కపట నాటకం ఆడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేర్యాల రెవెన్యూ డివిజన్ ఇస్తాడని జేఏసీ ఆధ్వర్యంలో విడతల వారీగా సాధన కోసం చేసే పోరాటాల్లో మండల ప్రజలు కలిసి రావాలని, ఈ నెల 30వ తేదీన జరిగే ప్రజా సంకల్ప దీక్షను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఉప్పల చంద్రశేఖర్, గౌడ సంఘం నాయకుడు దొడ్ల విష్ణుమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, ఎండి రేష్మ, మల్లం బాలయ్య, సార్ల లింగం, శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీకాంత్‌రెడ్డి, కనుకవ్వ, ఆగంరెడ్డి, కనకయ్య, విజేందర్‌రెడ్డి, రమేష్, రాజు, వంశీ, లక్ష్మీ , తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలి

### జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : తొమ్మిది నెలల ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకొని పూర్తి స్థాయి కానిస్టేబుల్స్‌గా జిల్లాలో రిపోర్ట్ చేసిన 361 సివిల్, 116 ఎఆర్ కానిస్టేబుల్స్ మొత్తం 477 కు సంగారెడ్డి జిల్లా పోలీసు కుటుంబంలోనికి ఆహ్వానం పలుకుతూ జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేశ్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ నేటితో పూర్తి స్థాయి కానిస్టేబుల్స్‌గా విధులల్లో చేరుతున్న సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని పోలీసు స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని అధికారులతోనూ, సహచర కానిస్టేబుల్స్‌తో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. క్రమ శిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో నిబద్ధతతో విధులు నిర్వహించి సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఫిజికల్‌గా, మానసికంగా ఫీట్‌గా ఉన్నప్పుడే ఏలాంటి సవాళ్లనైన ఎదుర్కొని నిలబడవచ్చునన్నారు. ఈ ఫిట్నెస్‌ను కాపాడుకోవాలన్నారు. 9నెలలుగా నేర్చుకున్న నూతన చట్టాల గురించి నిరంతరం పఠనం చేస్తూ అన్ని చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పైనాన్షియల్ మేనేజ్మెంట్‌లో జాగ్రత్తగా ఉండాలని ఏది అవసరం ఏది అనవసరం అనేది గుర్తిరిగి నడుచుకోవాలని సూచించారు. మొదటి నుండే ఒక సిస్టమెటిక్ పద్దతిలో పైనాన్షియల్ మేనేజ్మెంట్ చేసుకోవాలన్నారు. సిబ్బంది అందరు తమకు కేటాయించిన హెడ్ క్వార్టర్ నందు అందుబాటులో ఉండాలని అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. అధికారుల ఆదేశాలను పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి, ఆఫీసు సూపరిండెంట్స్ అశోక్, వేంకటేశం మినిస్టీరియల్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలుపై అద్భుత కళా ప్రదర్శన



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : తెలంగాణలో ప్రజాపాలన ప్రారంభమై ఏడాది కావస్తుండడంతో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుల ఆదేశాల మేరకు సమాచార పౌర సంబందాల శాఖ జిల్లా పౌర సంబందాల అధికారి పర్యవేక్షణలో జరుగుతున్న తెలంగాణ సాంస్కృతిక సారధి కాళాకారుల కళాయాత్రలో భాగంగా ప్రజా విజయోత్సవాలు జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. శుక్రవారం కంది మండలంలోని చెర్యాల , చిమ్నాపూర్, గ్రామాలతో పాటు కంది మండల కేంద్రంలో కళా యాత్ర విజయోత్సవ ప్రదర్శన పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ ఆట, పాట మాటల ద్వారా ప్రజలకు వివరించారు . కళాకారుల పాటలు ప్రజల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీల అమలు యొక్క అభివృద్ధి పథాన్ని వివరించారు. కళాయత్రలో డిఎల్‌పిఓవి కవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అనతి కాలంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఇంకా మిగిలిన పథకాల అమలు ఖచ్చితంగా చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడ్డాక కళాకారుల పట్ల గౌరవంతో ఈ బాధ్యతను అప్పజెప్పిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పై కళాకారులు ప్రదర్శన అద్భుతమని కొనియాడారు. ఈ కళా యాత్రలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆయుదాల సునీల్ ,డిరమేష్, ఎస్ దుర్గేష్, ఎస్ మల్లేష్, పి సంధ్య ,ఈ వినేష్, బి .నవీన్, జి. శంకర్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి మాజీ ఎంపిపి చేర్యాల అంజనేయులు , ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



ప్రజాపక్షం/కొహెడ : ప్రజలు ఆశీర్వదించితేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర జాయిం ట్ కో ఆర్డినేటర్, బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర సంయుక్త కార్యద ర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు.సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో తాళ్లపల్లి శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.అధికారం కోల్పోయిన తరువాత బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అందుకే 11 నెలల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని నిందలను వేస్తూ ప్రజలకు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పది సంవత్సరాల పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని అప్పుల రాష్ట్రంగా మార్చారని, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు సర్వశక్తి కృషి చేస్తున్నారన్నారు.మూసి ప్రక్షాళనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని హైదరాబాద్ నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలకు అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.ఎన్నికలలో ఇచ్చిన ప్రతి వాగ్ధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తారన్న నమ్మకం ప్రజలకు ఉందన్నారు.

## రెండో రోజూ జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024-25




ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : పాఠశాల విద్యాశాఖ సంగారెడ్డి ఆద్వర్యంలో మూడు రోజుల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ఆవార్డుల ప్రదర్శనలో భాగంగా రెండవ రోజు ఉత్సాహవంతంగా కొనసాగింది. ఈ సంవత్సరం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో 706 ప్రదర్శనలు పాలు పంచుకున్నాయి. ఇదే కాకుండా ఇన్స్పైర్‌కు సంబందించిన 89 ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం నాడు సుమారు 30 పాఠశాల నుండి 1326 మంది బాలురు , 1432 బాలికలు మొత్తంగా 2758 మంది విద్యార్థిని, విద్యార్థులు జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించడానికి రావడం జరిగిం ది. ఈ సందర్భంగా జారీ కమిటీ మెంబర్స్‌గా వ్యవహరించినటువంటి సభ్యులందరికి కూడా సన్మానం చేయడం జరిగింది. అదే విధంగా ఈ మూడు రోజుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నేటి మ ధ్యాహ్నం రెండు గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుందని జి ల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు సంగారెడ్డి మహి ళా డిగ్రీ కలేజ్ ప్రిన్సిపాల్ డా.అరుణబాయి, నేషనల్ ఇన్నోవేషన్, పౌండేషన్ సభ్యుడు సుబద్ర, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డ నోడల్ అధికారి లింబాజీ సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్ కోహిర్ మండల విద్యాధికారి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్, జాకీర్ హుస్సేన్, కో కన్వీనర్ ,బాస్కర్ స్థానిక సెయింట్ ఆంథోని విద్యాసంస్థల కరస్పాండెంట్ సాల్మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## నూతన సిఐకి ఘన సన్మానం



ప్రజాపక్షం/హత్నూర : జిన్నారం సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్‌గా నూతనం గా బాధ్యతలు చేపట్టిన నయూమోద్దీన్‌కు హత్నూర మండలం దౌల్తాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు అజ్మత్ అలీ (అజ్జు) శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువా కప్పి పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

**ప్రజాపక్షం/టేక్మాల్ :** జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, ఆయిల్ పామ్ రిసోర్సెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు టేక్మాల్ రైతు వేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, వ్యవసాయ ఉప సంచాలకులు టెక్నికల్ వినయ్, శంకరంపేట్ అ డివిజన్ వ్యవసాయ ఉప సంచాలకులు రాంప్రసాద్, రాష్ట్ర ఆయిల్ పామ్ టెక్నికల్ సలహాదారులు డాక్టర్ రంగనాయకులు, ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణ నర్సాపూర్, ఉద్యాన అధికారి సంతోష్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ పామ్ విస్తరణ అధికారుల, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ టేక్మాల్ మండల రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దీని వలన రెట్టింపు ఆదాయం పొందవచ్చని, ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా, ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని, కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ



ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని కోరడం జరిగినది. అంతే కాకుండా ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ, అంతర పంటల సాగు కొరకు రాయితీ మొత్తంగా 26, 450 సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును. డాక్టర్ రంగనాయకులు గారు ఆయిల్ పామ్ సాగు కూలంకషంగా వివరిస్తూ ఎకరానికి 57 మొక్కలు, 9X9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్దతి ద్వారా నాటుకోవచ్చు, ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 1012 టన్నుల దిగుబడి వచ్చును. ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 13,500/. ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 1,62,000/ ఆదాయం వచ్చును. ఖర్చు లు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ. 1,20,000/ పొందవచ్చని మరియు రైతుల సందేహాలను నివృత్తి చేశారు. మెదక్ జిల్లాలో 202324 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అన గా 202425 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2000 ఎ కరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్ర ణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1231 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులో నుండి ఇప్పటివరకు 233 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టించడం జరిగింది. కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కోరారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు ప్రతిఘటిద్దాం



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక, వ్యవసాయ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం అన్నారు. నర్సాపూర్ మున్సిపల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సిఐటియు ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ సంపద పూర్తిగా తాకట్టు పెడుతున్నారని మండిపడారు. జాతీయ సహజ వనరుల, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు తెగ అమ్ముకుంటుందన్నారు డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డివిరుస్తుందన్నారు. పార్లమెంట్లో మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరంకుషంగా ఆమోదించినప్పటికీ రైతంగ, కార్మిక, వ్యవసాయ కార్మికుల సమరశీల సుధీర్ఘ ఉద్యమాలతో ఆ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపశమహరించుకున్నదని గుర్తు చేసారు. ప్రజా, కార్మిక, వ్యవసాయ కార్మికుల కోసం నిర్వహించే దేశ వ్యాప్తంగా నిరసనలలో పెద్ద ఎత్తున్న పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, జిల్లా నాయకులు అన్నపూర్ణ, నాయకులు రమేష్, అశోక్, మాధవి, రాజేందర్, వసంత, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎపిఎం



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎపిఎం పెంట గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ లో శుక్రవారం 30 మంది నిరుపేద మహిళలను గుర్తించి సమాఖ్య కార్యాలయం వద్ద ఐకెపి ఆధ్వర్యంలో శంషాబాద్ లోకల్ జాతి నాణ్యమైన 6 వారాల 680 కోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెంట గౌడ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగి, ఆదాయం పెంపొందించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకంలో భాగంగా కోడి పిల్లలను అందించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

### నవంబర్ 24న మెదక్‌లో రాజ్యాంగ దినోత్సవం




**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** నవంబర్ 26 తేదీన 75 ఏళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్‌లు తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్‌కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్నా నేపథ్యంలో నవంబర్ 26న ఒక ఉత్సవం లాగ జరపాలన్నారు. కోట్లాది మంది అణగారిన వర్గాలను బానిసత్వం, దోపిడి, పిడన, అవిద్య నుండి రాజ్యాంగం విముక్తి కల్పించిదన్నారు. భారత రాజ్యాంగంపై అవగహన పెంపొందించుకొవాలన్నారు. 75 ఏళ్ళ సందర్భంగా లోక్ సభ, రాజ్య సభ ఉభయ సభల సంయుక్త సమావేశాలు జరుగుతున్నందున రాష్ట్ర అసెంబ్లీ, శాసన మండలి సభల సంయుక్త సమావేశం నిర్వహించి రాజ్యాంగ స్ఫూర్తి పై చర్చించాలన్నారు. రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయాలన్నారు.

**నవంబర్ 24న మెదక్‌లో రాజ్యాంగ దినోత్సవం**

ఈనెల 24న ఆదివారం మెదక్ పట్టణంలోని ఇందిరా గాంధీ అవుట్ డోర్ ఆడిటోరియంలో 75 ఏళ్ల రాజ్యాంగ దినోత్సవ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ నాయకులు టిజిఒ నేత జెల్ల సుధాకర్, అంబేద్కర్ కాంస్య విగ్రహ కమిటీ అధ్యక్షుడు మందుగుల గంగదర్, టిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షుడు దొంతి నరేందర్,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా కార్యదర్శి దయాసాగర్‌లు తెలిపారు. శుక్రవారం మెదక్ టిఎన్ జిఒ భవన్‌లో వారు కరపత్రం విడుదల చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తరతరాలుగా కుల వ్యవస్థ మూలంగా విద్యకు, ఉపాధికి సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలకు దూరంగా నెట్టివేయబడి బానిసలుగా జీవిస్తున్న కోట్లాదిమంది అనగారిన వర్గాల జీవితాలలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం వెలుగులు నింపిందని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే రాజ్యాంగ దినోత్సవ ఉత్సవ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరవుతున్నారని తెలిపారు. అదేవిధంగా హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్ గౌడ్,బహుజన నాయకులు రాచకొండ వెంకన్న, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ తదితరులు హాజరవుతారని తెలిపారు. రాజ్యాంగ పలాలు పొందిన ప్రతి ఒక్కరూ ఈ రాజ్యాంగ ఉత్సవంలో పాల్గొని రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.

## ప్రత్తి సాగు, ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



**ప్రజాపక్షం/గజ్వేల్ :** మండల పరిధిలోని అక్కారం రైతు వేదికలో శుక్రవారం అధిక సాంద్రత ప్రత్తి సాగు, ఆయిల్‌పామ్ పంట సాగుతో వచ్చే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కీటక శాస్త్ర నిపుణులు డాక్టర్ రవి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్టవలసిన సస్యరక్షణ పద్ధతులపై రైతులకు తెలిపారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం, మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్(చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు, రైతుల సందేహాలకు సలహాలు సూచనలు అందజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి రాధిక మాట్లాడుతూ అధిక సాంద్రత పద్దతిలో ప్రత్తి సాగు చేస్తే అధిక దిగుబడి, ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఆలాగే సబ్సిడీ అందించే ఆయిల్ పామ్ పంటసాగు రైతులకు వివిధ రకాలుగా లాభసాటిగా ఉంటుందని తెలిపారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ పల్లవి, ఏడీఏ బాబు నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పిడి



**ప్రజాపక్షం/పాపన్నపేట :** కొనుగోలు కేంద్రాలలో ఉన్న వరి ధాన్యాన్ని త్వరగా రైస్ మిల్లులకు తరలించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పిడి శ్రీనివాస్ రావు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నార్సింగి అరికెల గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రలలో నిర్వాహకులకు పలు సూచనలు చేసి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఏపిఎం సాయిలు తదితరులు ఉన్నారు.

## సర్వే డేటాఎంట్రీ పారదర్శకంగా నిర్వహించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పారదర్శకంగా నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నిర్వహణపై సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్స్, మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య కుటుంబ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, తుది దశకు చేరుకుందని డేటా ఎంట్రీ నిర్వహణలో సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించడం జరిగిందని చెప్పారు. డేటా ఎంట్రీ నిర్వహించేటప్పుడు కోడింగ్ విధానం పరిశీలించుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు 2,04,624 కుటుంబాలకు సర్వే చేయడం జరిగిందని, 91.31 సర్వే పూర్తయిందని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీఓస్ పటిష్ట ప్రణాళికల ద్వారా డేటా ఎంట్రీ నిర్వహణకు సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ డేటా ఎంట్రీ నిర్వహణకు గాను 369 కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకొని త్వరితగతిన నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోనే మూఢనమ్మకాల నిర్మూలన

**ప్రజాపక్షం/టేక్మాల్ :** చదువుతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్ఐ రాజేష్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో మహిళల రక్ష వ్యక్తిత్వ వికాసం సైన్సు మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ రాజేష్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ, సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం శ్రీలత, సౌమ్య, ప్రిన్సిపాల్ సాయిల్, భారతి, పోలీస్ సిబ్బంది రామ కృష్ణారెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

